# కేటీపీఎస్ ఉద్యోగులకు అండగా ఉంటా..

- మరోసారి ఆశీర్వదించండి
- బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు


కేటీపీఎస్ గేట్ వద్ద ప్రచారం చేస్తున్న వనమా వెంకటేశ్వరరావు

పాల్వంచ, నవంబర్ 25 : పాల్వంచలోని కేటీపీఎస్ ఉద్యోగులకు అండగా ఉంటానని కొత్తగూడెం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కేటీపీఎస్ గేటు వద్ద శనివారం ఆయన మాట్లాడారు. 800 మెగావాట్ల నూతన ప్లాంట్, మంచి పీఆర్సీ 7శాతం అంటే 3 నుంచి 7వేల వరకు జీతాలు పెరుగుతాయని, కేటీపీఎస్ ఓఅండ్ఎం తీసివేయడం వల్ల 700 మంది ఉద్యోగులను వివిధ ప్రాంతాలకు తరలించారని వారిని సీఎంతో మాట్లాడి మళ్లీ కేటీపీఎస్‌కు తీసుకొస్తానన్నారు. వివిధ కారణాలతో ఉద్యోగాలు ఇవ్వకుండా నిలిపివేసిన వారిని సీఎంతో మాట్లాడి పరిష్కరిస్తానని, అర్హులైన కాంట్రాక్టు కార్మికులను ఆర్టిజనెన్స్‌గా నియమించడానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎడవల్లి కృష్ణ, మంతపురి రాజుగౌడ్, జడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఎస్వీఆర్కే ఆచార్యులు, కొండల్‌రావు పాల్గొన్నారు.


పెద్దమ్మతల్లి పూజల్లో పాల్గొన్న వనమా మనవరాళ్లు

### కిలారు ఆధ్వర్యంలో...

పాల్వంచ, నవంబర్ 25 : వనమా వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ రైతు సంఘం మండల అధ్యక్షుడు కిలారు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గట్టాయిగూడెంలో విస్తృత ప్రచారం చేశారు. భూక్యా చందూనాయక్, అజ్మీరా హీరాలాల్, వాడపల్లి ఇషాక్, బండి అంజయ్య, పుల్లారావు, సరళ, గడ్డం విజయ, ఉమారాణి పాల్గొన్నారు.

### రాజుగౌడ్ ఆధ్వర్యంలో..

పాల్వంచ, నవంబర్ 25 : వనమా వెంకటేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గొల్లగూడెంలో పాల్వంచ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెండో నంబర్ గల కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని కోరారు.

## బీఆర్ఎస్‌తోనే కొత్తగూడెం అభివృద్ధి

### ఇంటింటి ప్రచారంలో కౌన్సిలర్లు

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 25 : బీఆర్ఎస్ పార్టీతోనే కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, ఈ అభివృద్ధి కొనసాగాలంటే సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని కౌన్సిలర్లు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో గడపగడపకు వనమా కార్యక్రమంలో భాగంగా ముమ్మరంగా ప్రచారం చేశారు. కౌన్సిలర్లు మోరె రూప, అఫ్జలున్నీషా బేగం, కూరపాటి విజయలక్ష్మి, అజ్మీరా సుజాత, గుమ్మడెల్లి కళ్యాణి, వనచర్ల విమల, మాచర్ల రాజకుమారి, బండి నర్సింహారావు, పాలోజు సత్యనారాయణచారి, బోయిన విజయ్‌కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కూరపాటి సుధాకర్ పిల్లి కుమార్, మాదా శ్రీరాములు, కోసున వాసు, పిడుగు శ్రీను, ఎంఏ రజాక్, గుమ్మడెల్లి దుర్గ, మాచర్ల శ్రీనివాస్, స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

### శ్రీనగర్ పంచాయతీలో...

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 25 : ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్‌కాలనీ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ ఆధ్వర్యంలో శ్రీనగర్ పంచాయతీలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. వనమా వెంకటేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలన్నారు. వట్టికొండ సాంబశివరావు, కొల్లు కొండల్‌రావు, చిట్టెమ్మ, రజిని, రాధిక, సరోజిని, ఉష, మేఘన, గోరుబీ, లూర్దు, నరసింహారావు, సత్యవతి, సుజాత, జయ, పద్మ, లావణ్య పాల్గొన్నారు.

### పాల్వంచ మండలంలో..

పాల్వంచ రూరల్, నవంబర్ 25 : బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరావు విజయాన్ని కాంక్షిస్తూ పాల్వంచ మండలంలో బీఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. జడ్పీటీసీ బరపటి వాసుదేవరావు ఉల్వనూరు పంచాయతీ కేంద్రంగా చేసుకుని చుట్టపక్కల ఉన్న బంజర, నర్సింహసాగర్, కొత్తూరు, చంద్రాలగూడెం, రేగులగూడెం, తుమ్మలగూడెం, మామిడి గూడెం తదితర ప్రాంతాల్లో ప్రచారం సాగిస్తున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు మల్లెల శ్రీరామూర్తి, ఎంపీపీ మడి సరస్వతి సంయుక్తంగా జగన్నాథపురం, తోగ్గూడెం, తోగ్గూడెంతండాలో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. పాండురంగాపురం, పాండురంగాపురంతండా, తవిశెలగూడెం, కొత్త సూరారం, పాత సూరారం నుంచి కేటీపీఎస్, పాల్వంచకు వెళ్లే మార్గంలో వైస్ ఎంపీపీ మార్గం గురవయ్య, పాండురంగాపురంతండా సర్పంచ్ జగదీశ్ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.


పాల్వంచ గాంధీనగర్‌లో మైనార్టీ నాయకుల ప్రచారం


పాల్వంచ 14వ వార్డులో దాసరి నాగేశ్వరరావు, కాల్వ ప్రకాశరావు ప్రచారం


పాల్వంచ గట్టాయిగూడెం రోడ్‌షోలో మాట్లాడుతున్న కిలారు నాగేశ్వరరావు, చందూనాయక్


ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ కొల్లు పద్మ


ప్రచారంలో కౌన్సిలర్ గుమ్మడెల్లి కళ్యాణి


జగన్నాథపురంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## రుద్రంపూర్‌లో టీబీజీకేఎస్ ప్రచారం


ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు

రామవరం, నవంబర్ 25 : కారు గుర్తుపై ఓట్లు వేసి వనమాను గెలిపించాలని టీబీజీకేఎస్, బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. రుద్రంపూర్‌లో ప్రతి గడపకు తిరుగుతూ టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. రుద్రంపూర్, ఎంఎస్‌టూ ఏరియా, తిలక్‌నగర్ గల్లీగల్లీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, అజీజ్‌ఖాన్, సర్పంచ్ గుమ్మడి సాగర్, ఎంపీటీసీ ఆర్తీ మక్కడ్, రాజేంద్రప్రసాద్, సుధాకర్, అంతుడుపుల శివ, రాజేశ్వరరావు, వేణు, కవిరాజు, పోషం శ్రీనివాస్, వినయ్, విజయ్, పద్మ, రాఘవమ్మ, సునీత, నాగమణి, రాజు, కళాధర్, బాషా, రమేశ్, ఉద్యోగులు, కార్యకర్తలు, అవుట్‌సోర్సింగ్ కార్మికులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## వనమా మనవరాళ్ల పూజలు

పాల్వంచ రూరల్, నవంబర్ 25 : బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరావు విజయాన్ని కాంక్షిస్తూ ఆయన మనవరాళ్లు డాక్టర్ వనమా అలేఖ్య, వనమా హర్షిణి శనివారం పెద్దమ్మగుడిలో పూజలు చేశారు. వారివెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లెల శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

HOUSE FOR SALE



★ఖమ్మం సూర్యానగర్‌లో దరిపల్లి ఇంజనీరింగ్ కాలేజీ దగ్గర నూతనముగా నిర్మించిన ఇల్లు 25 లక్షలలో అమ్మకానికి కలవు. సంప్ర : 8185821113
KMM

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616